RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైద్రాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 482 | 01,అక్టోబర్ గురువారము 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--




## గజ్వేల్ గడీ' తర్వాత ఇప్పుడు

# 'సిరిసిల్ల గడీ'ని కూలుస్తాం..

### - రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

సిరిసిల్లలో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. గతంలో గజ్వేల్ గడీని కూల్చుతామని చెప్పి చేసి చూపించామని, ఇప్పుడు సిరిసిల్ల గడీని కూడా నేలమట్టం చేద్దామని సిరిసిల్ల ప్రజలకు పిలుపునిచ్చారు.

కేటీఆర్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తూ.. 'పిల్లకాకికి ఏం తెలుసు ఉండేలు దెబ్బ' అంటూ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తన విలువ ఏంటో ఫామ్‌హౌస్‌లో పడుకున్న వారి అయ్యను అడిగితే తెలుస్తుందని అన్నారు.గత రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో సిరిసిల్ల అభివృద్ధికి రూ. 1,500 కోట్లు కేటాయించామని సీఎం తెలిపారు. సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసే నాయకుడిని భవిష్యత్తులో మంత్రిని చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్‌లో సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతూ.. తాను సీఎం అయిన తర్వాత సీతక్క వంటి సామాన్యులకు మంత్రి పదవులు దక్కాయని పేర్కొన్నారు.

**బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లే**

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని సీఎం విమర్శించారు. టీవీలు, పేపర్లు, స్టార్ హోటళ్లు, ఫామ్‌హౌస్‌లు మాత్రమే సంపాదించుకున్నారని ఆరోపించారు. కరీంనగర్ కలెక్టరేట్‌ను ఇప్పటివరకు ఎందుకు పూర్తి చేయలేదని కేటీఆర్‌ను ప్రశ్నించారు. టెండర్లు దక్కించుకుని కమీషన్లు తీసుకున్నారని, చివరకు బతుకమ్మ చీరల తయారీలోనూ కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 'పుట్టింటి సారె' పేరుతో ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో కొనసాగిస్తున్నామని చెప్పారు.

**దళితులపై చిన్నచూపా?**

అసెంబ్లీలో స్పీకర్‌ను దూషించి అవమానించిన ఘనత బీఆర్ఎస్ నాయకులదేనని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎర్రవల్లిలో దళితులు డప్పు కొడితే ఆ ప్రాంతాన్ని పసుపు నీళ్లతో కడిగి అణగదొక్కారని ఆరోపించారు. దళితులంటే బీఆర్ఎస్‌కు అంత చిన్నచూపా అని ప్రశ్నించారు.

ఎర్రవల్లి భూముల ఆక్రమణలతో పాటు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావుల అక్రమాస్తులపై లెక్కలు తేలుస్తున్నామని సీఎం అన్నారు. 'ఎట్ హోమ్', 'దక్కన్ స్టార్ హోటల్స్' పేరుతో ఉన్న ఆస్తులు వారి పేర్లకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. అసెంబ్లీలో సమయం లేక కొన్ని విషయాలు చెప్పలేకపోయామని, త్వరలో 'పార్ట్-2'లో అన్ని వివరాలు బయటపెడతామని ప్రకటించారు.



## పేరు మార్చినంత మాత్రాన సిద్ధాంతం,

# నాయకత్వం మారదు

### : కేటీఆర్



పార్టీ పేరును టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మార్చినంత మాత్రాన తమ సిద్ధాంతం, ఆలోచనా విధానం, నాయకత్వం మారబోవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. "నా పేరు షారుఖ్ ఖాన్ అని పెట్టుకుంటే నేను షారుఖ్ ఖాన్ అయిపోతానా?" అని ఆయన ప్రశ్నించారు. ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో మాట్లాడిన ఆయన, పార్టీ పేరు మార్పుపై వివరణ ఇచ్చారు.తెలుగు సినిమాలు పాన్-ఇండియా స్థాయిలో విజయం సాధిస్తున్నప్పుడు, తెలుగు గడ్డపై పుట్టిన రాజకీయ పార్టీ కూడా జాతీయ స్థాయిలో ఎందుకు విస్తరించకూడదని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించాలనే ఉద్దేశంతోనే పార్టీ పేరు మార్చామని తెలిపారు. రెండేళ్లలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, కాంగ్రెస్ పాలనపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఆయన జోస్యం చెప్పారు. తదుపరి సీఎం కేసీఆరేనని, తాను కాదని ప్రజలు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్‌లపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మత ప్రాతిపదికన దేశాన్ని విభజించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ప్రజలు పూజించే రాముడు, శివుడి మధ్య తేడాలు సృష్టించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఉద్యోగాల కల్పన, ఎన్నికల హామీల అమలు వంటి ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడమే ఈ రెండు జాతీయ పార్టీల విధానమని విమర్శించారు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం విశ్వసనీయతపై తీవ్రమైన సందేహాలు తలెత్తుతున్నాయని కేటీఆర్ అన్నారు. ఈసీ పనితీరుపై ఇటీవల ఓ జాతీయ మీడియా చేసిన పరిశోధనలో వెల్లడైన అంశాలు నిజమేనని చాలామంది నమ్ముతున్నారని, దీనిపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని, అయితే ప్రధాన ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ యువతతో కలిసి నడవడంలో విఫలమయ్యారని విమర్శించారు.

## కేసీఆర్ కట్టినవాటికి రేవంత్

# రిబ్బన్లు కట్ చేస్తున్నారు

### : కౌశిక్ రెడ్డి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ఒక 'రిబ్బన్ కటింగ్ సీఎం' అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్మించిన కట్టడాలకే రేవంత్ రెడ్డి రిబ్బన్లు కత్తిరిస్తున్నారని ఆరోపించారు."కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని చెప్పిన రేవంత్, ఇప్పుడు ఆయన కట్టిన వాటినే ప్రారంభిస్తున్నారు. కరీంనగర్ కలెక్టరేట్ కేసీఆర్ ఆనవాళ్లు కాదా?" అని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. సిరిసిల్లలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన సభకు ప్రజల నుంచి స్పందన లేదని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆయన ఓ సవాల్ విసిరారు. సిరిసిల్లలో ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన అభివృద్ధిలో కనీసం 10 శాతం అయినా తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో చేసి చూపించాలని అన్నారు. ముఖ్యమంత్రి సొంత గ్రామంలోనే కరెంట్ సరఫరా సరిగా లేదని ఎద్దేవా చేశారు."తెలంగాణలో కాంగ్రెస్ తల్లిని నిలబెట్టారు. రెండేళ్లలో మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారు. అప్పుడు కాంగ్రెస్ తల్లిని ప్యాక్ చేసి గాంధీ భవన్‌కు పంపుతాం" అని కౌశిక్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాలు..

### సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఈ నెల 11 నుంచి 20 వరకు జరగనున్న దసరా మహోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో సీఎంను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారి ప్రసాదాన్ని అందించి, వేదాశీర్వచనం పలికారు.
దసరా ఉత్సవాల ఏర్పాట్లపై చంద్రబాబు ఆరా తీశారు. ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దుర్గగుడి ధర్మకర్తల మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, ఆలయ ఈవో శీనా నాయక్, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

# రాజస్థాన్‌తో ఒప్పందం రద్దు చేయండి

### : సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు లేఖ



మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి. హరీశ్ రావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. సింగరేణి నుంచి రాజస్థాన్‌కు విద్యుత్ సరఫరా చేసేందుకు కుదుర్చుకున్న ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యుత్ రంగ నిర్వహణలో విఫలమైందని తీవ్రంగా విమర్శించారు.మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ విస్తరణలో భాగంగా ఉత్పత్తి అయ్యే 800 మెగావాట్ల విద్యుత్‌ను రాజస్థాన్‌కు చెందిన సంస్థకు కేటాయించడంపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్లాంట్‌కు అవసరమైన బొగ్గు సింగరేణి గనుల నుంచి, నీరు గోదావరి నది నుంచి సేకరిస్తున్నారని, అలాగే భూమి కూడా తెలంగాణదేనని వ్యాఖ్యానించారు. రాష్ట్ర వనరులతో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను మన అవసరాలకు వినియోగించకుండా వేరే రాష్ట్రానికి కేటాయించడంపై నిలదీశారు.తెలంగాణలో విద్యుత్ కోతలతో రైతుల పంటలు ఎండిపోతుంటే, రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు ఇవ్వడానికి సిద్ధపడటం దారుణమని హరీశ్ రావు అన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు రైతులకు కనీసం 7-8 గంటలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని తన లేఖలో స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ పార్టీలోకి జగన్ చేరుతారంటూ ప్రచారం జరుగుతున్న వేళ...

# మల్లు భట్టి కీలక వ్యాఖ్యలు!



వైసీపీ అధినేత జగన్ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలున్నాయంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేపుతున్నాయి. జగన్, మమతా బెనర్జీ, శరద్ పవార్ వంటి కాంగ్రెస్ పార్టీ మాజీ నేతలు తిరిగి సొంత గూటికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. వారంతా పార్టీలోకి వస్తే అందరికంటే తానే ఎక్కువ సంతోషిస్తానని అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డితో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్న భట్టి... జగన్‌తో నేరుగా పనిచేయకపోయినా, పాత నేతలంతా తిరిగి వస్తే దేశాన్ని, పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేసినవారవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నేతలను కులం కోణంలో చూడకూడదని, తామిద్దరం ఐక్యంగా, సమష్టి నిర్ణయాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నామని వివరించారు.ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వంపై భట్టి తీవ్ర విమర్శలు చేశారు. తాము చెల్లించే ప్రతి రూపాయి పన్నుకు బదులుగా తెలంగాణకు కేవలం 43 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందని మండిపడ్డారు. ఇదే సమయంలో, ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, ఇది బీజేపీకి లబ్ధి చేకూర్చేలా ఉందని ఆరోపిస్తూ... చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలను ఆయన సమర్థించుకున్నారు. ఇవి ఉచితాలు కావని, పేదలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చి, వారి కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే చర్యలని స్పష్టం చేశారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
01,అక్టోబర్ గురువారము 2026

# మేడారం వనదేవతలను దర్శించుకున్న'ది ప్యారడైజ్ ' బృందం

## సమ్మక్క సారలమ్మకు ప్రత్యేక పూజలు.. బెల్లంతో నాని తులాభారం

**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**



మేడారం: నేచురల్ స్టార్ నాని నటించిన 'ది ప్యారడైజ్' చిత్ర బృందం మంగళవారం మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ వనదేవతలను దర్శించుకుంది. హీరో నాని, చిత్ర బృందం సభ్యులు ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం చేరుకుని వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు వారికి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు తెలిపారు.

ఈ సందర్భంగా నాని మొక్కులో భాగంగా తన బరువుకు సమానంగా బెల్లంతో తులాభారం నిర్వహించినట్లు సమాచారం. తులాభారంలో నాని బరువు 74 కిలోలుగా నమోదైనట్లు పలు సినీ వార్తా సంస్థలు వెల్లడించాయి. నానితో పాటు 'ది ప్యారడైజ్' చిత్ర బృందం సభ్యులు కూడా పూజల్లో పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, స్థానిక జీవన నేపథ్యంతో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' చిత్రానికి శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించారు. సినిమాలో సమ్మక్క పేరుకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఉండటంతో మేడారం వనదేవతల దర్శనం ప్రాధాన్యత సంతరించుకుంది. నాని మేడారం పర్యటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

సినిమా విడుదల అనంతరం చిత్ర బృందం మేడారం వనదేవతలను దర్శించుకోవడం అభిమానుల్లో ఆసక్తిని కలిగించింది.

# యాచారం మండలం అభివృద్ధికి నిధుల బాధ్యత నాది.

## అమలు బాధ్యత అధికారులదే

## నిర్లక్ష్యానికి తావులేదు..ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 30:-**





యాచారం: అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష

యాచారం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల సమీకరణ బాధ్యత తనదేనని, వాటిని ప్రజలకు చేరేలా సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. బుధవారం యాచారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. గత సమావేశంలో ఇచ్చిన సూచనల అమలు, కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పురోగతిని శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. సమావేశానికి కొందరు అధికారులు గైర్హాజరు కావడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇతర సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి జవాబుదారీతనంతో పనిచేయాలని ఆదేశించారు. ఫార్మా పరిశ్రమ కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అసైన్డ్ భూముల రైతులతో పాటు దీర్ఘకాలంగా భూములను సాగు చేసుకుంటున్న వారికి కూడా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే యాచారం అభివృద్ధి లక్ష్యం సాకారమవుతుందని అన్నారు.

సమావేశంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్లు లేవు.. మైదానం లేదు!

## - పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు తప్పని ఇబ్బందులు..

## - మధ్యాహ్న భోజన పథకం అమలుకు డిమాండ్

**పరకాల, సెప్టెంబర్ 30, హైదరాబాద్ ఎస్టేట్:**



పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. మరుగుదొడ్ల సదుపాయం లేక విద్యార్థినీ, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, క్రీడలు ఆడేందుకు సరైన మైదానం, అవసరమైన వసతులు లేవని పేర్కొన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కళాశాలను సందర్శించి ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్ మాట్లాడుతూ విద్యార్థులకు అత్యవసరమైన మరుగుదొడ్లను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. కళాశాలలో క్రీడా మైదానం, మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలలోని సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థుల సమస్యలపై పరకాల పట్టణంలో ఉద్యమాలు చేపడతామని హేమంత్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ బాలికల కన్వీనర్ వర్ష, పరకాల మండల అధ్యక్షుడు రాహుల్, అజయ్, బన్నీతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# దళిత గ్రామ పంచాయతీ ఉద్యమ సభ ప్రతి ఎస్సి కాలనిని ప్రత్యేక గ్రామ పంచాయతీ చెయ్యాలి

### ముఖ్య అతిథులు

### Vck పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా జీలుకర శ్రీనివాస్ గారు ప్రముఖ న్యాయ వాది

### Vck పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేరిపెల్లి ఆనంద్ గారు న్యాయ వాది

### గౌరవ అధ్యక్షులు అడ్వికెట్ బండి మొగిలి గారు

### ఎషెని రాష్ట్ర నాయకులు సిరి పల్లి రమేష్



**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**

ఈ ఆదివారం 4 గోవ తారీకు రోజున భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పెద్దకొమటిపల్లి గ్రామం లో మంద సాంబయ్య గారి ఆధ్వర్యంలో జషెని విముక్త చిరుతల పార్టీ యూత్ రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ గారి నాయకత్వం లో జరగబోతున్న ఈ సభలో దళిత వాడల అభివృద్ధి కోసం సబ్బండ వర్గాల దళితుల ఐక్యత కోసం దళితవాడలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించడం కోసం దళితులకు న్యాయం జరిగే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తున్న జషెని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా జీలుకర శ్రీనివాస్ ప్రముఖ న్యాయ వాది జషెని పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేరిపెల్లి ఆనంద్ మరియు తదితరులు రాష్ట్ర నాయకులు విచేస్తున్నారు బహుజన ఉద్యమ నాయకులకు విద్యార్థి నాయకులకు స్వాగతం పలుకుతున్నాము అదేవిదంగా ఈ సభకి అందరూ ఆహ్వానితేలే ఉమ్మడి వరంగల్ పరకాల భూపాలపల్లి జిల్లాలో ఉన్న ఉద్యమ నాయకులు అందుబాటులో ఉన్న పెద్దకొమటిపల్లి ప్రజలు అందరు తప్పకుండ రాగలరని మనస్ఫూర్తిగా కోరుతున్నాము

ఇట్లు
జై భీమ్లతో
ఎషెని యూత్ రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్




# పాఠశాల ఏకరూప దుస్తులను పరిశీలించిన

## తెలంగాణ రాష్ట్ర మెప్మా అడిషనల్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ యాదగిరి రావు గారు





కొత్తూరు: కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని పీఎం శ్రీ నాట్కో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని విద్యార్థుల ఏకరూప దుస్తులను తెలంగాణ రాష్ట్ర మెప్మా అడిషనల్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ యాదగిరి రావు గారు బుధవారం నాడు పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని, ప్రైమరీ స్కూల్లోని విద్యార్థులు వారు వేసుకున్న దుస్తులను ఒక్కొక్కరిని ప్రత్యేకంగా పరిశీలిచారు. ఈ సందర్భంగా అడిషనల్ మిషన్ డైరెక్టర్ గారు మాట్లాడుతూ ఏకరూప దుస్తులను కుట్టే విషయం లో ఎలాంటి లోపాలు ఉండకుండా జాగ్రత్తగా కుట్టాలని టైలర్ లకు సూచించారు. కుట్టిన ఏకరూప దుస్తులలో ఏవైనా లోపాలు ఉంటే సరి చేసి మళ్లీ పాఠశాలలో అప్పగించాలని తెలిపారు. అడిషనల్ మిషన్ డైరెక్టర్ గారి వెంట రంగారెడ్డి జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ జి వెంకటనారాయణ గారు, కొత్తూరు మున్సిపల్ కమిషనర్ సాహితీ రెడ్డి గారు, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ అశోక్ గారు, హెడ్ మాస్టర్ అంగూర్ నాయక్ గారు, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ సిలివేరి గారు ఆర్పీలు, టైలర్ లు తదితరులు ఉన్నారు.

# భద్రకాళి అమ్మవారి సన్నిధిలో ఆనంద్ గౌడ్

## - సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా వరంగల్ పర్యటన



**వరంగల్, సెప్టెంబర్ 30, హైదరాబాద్ ఎస్టేట్:**

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా తెలంగాణ అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్ సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా బుధవారం వరంగల్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా ముందుగా వల్లభ గణపతి ఆలయంలో పూజలు నిర్వహించి, అనంతరం ఓరుగల్లు ఇలవేల్పు శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. భద్రకాళి దేవాలయ ప్రధాన అర్చకుడు భద్రకాళి శేషు దగ్గరుండి ఆనంద్ గౌడ్‌కు అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కనుకుంట్ల రంజిత్ కుమార్, కందగట్ల సత్యనారాయణ, మార్క సునీల్ తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in
01,అక్టోబర్ గురువారము 2026

# ఆపదలో అండగా ఆర్థిక చేయూత

**- మృతుడి కుటుంబానికి రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ రూ.5 వేల సాయం**



**గీసుకొండ, సెప్టెంబర్ 30, హైదరాబాద్ ఎస్టేట్:**

మండల కేంద్రానికి చెందిన మేకల మల్లేశం బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందడంతో, ఆయన కుటుంబానికి సామాజిక సేవకుడు, రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ ఆపద సమయంలో అండగా నిలిచారు. విషయం తెలుసుకున్న ఆయన మానవతా దృక్పథంతో రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు. ఆయన తరఫున కర్ణకంటి రాంమూర్తి ఆ నగదును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు స్పందించిన లక్ష్మీనారాయణను స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మేకల యాకూబ్, నాయకులు మేకల బాబు, నాంపెల్లి శ్రీనివాస్, మేకల బద్రి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల్లో నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం

**- పరిశుభ్రత, రికార్డుల నిర్వహణలో లోపాలపై చర్యలు..**

**- బాధ్యులకు షోకాజ్ నోటీసుల ఆదేశం**





**పర్వతగిరి, సెప్టెంబర్ 30 హైదరాబాద్ ఎస్టేట్:**

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పష్టం చేశారు. బుధవారం పర్వతగిరి మండలంలోని దౌలత్‌నగర్, ఉట్టి తండా అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల్లో పరిశుభ్రత సరిగా లేకపోవడం, రికార్డుల నిర్వహణలో లోపాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులకు తప్పనిసరిగా యూనిఫాం ఉండేలా చూడాలని, మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. కేంద్రాల్లో పరిశుభ్రతను నిరంతరం పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించని అంగన్‌వాడీ టీచర్లకు, కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయని సూపర్వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఉట్టి తండాలో ప్రత్యేక అవసరాలు ఉన్న చిన్నారులను పలకరించిన కలెక్టర్.. వారికి అవసరమైన సేవలు అందేలా భవిత కేంద్రాలకు పంపించాలని సూచించాలని సూచించారు. అంతకుముందు కొంకపాక, పర్వతగిరి మార్కెట్‌యార్డులను కలెక్టర్ క్షేత్రస్థాయి అధికారులతో కలిసి సందర్శించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో కంది, ఇతర పప్పు దినుసుల మిల్లు ఏర్పాటు చేసే అంశంపై అధికారులతో చర్చించారు. స్థానిక పంటలకు విలువ జోడించడంతో పాటు మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి, ఆదాయ అవకాశాలు కల్పించేలా మిల్లు ఏర్పాటుకు అవసరమైన స్థలం, మౌలిక వసతులను పరిశీలించారు. ఆర్గానిక్ పప్పు దినుసులు, చిరుధాన్యాలు, అరటి, మోదుగు ఆకులతో విస్తర్లు, టిఫిన్ ప్లేట్ల తయారీకి అనువైన అవకాశాలను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో నాగపద్మజ, జిల్లా సంక్షేమ అధికారి నాగమణి, పర్వతగిరి తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# 38 సార్లు రక్తదానం..

## ప్రాణాలకు అండగా జయరాజు

**- జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదానంపై అవగాహన**



వరంగల్, సెప్టెంబర్ 30, హైదరాబాద్ ఎస్టేట్:

ఆపదలో ఉన్నవారికి రక్తం అందిస్తూ ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ హెడ్ కానిస్టేబుల్ జి. జయరాజు కొనసాగుతున్న సేవకు ఉదాహరణగా నిలుస్తున్నారు. ఓ నెగెటివ్ రక్తదాతగా ఇప్పటివరకు 38 సార్లు రక్తదానం చేసిన ఆయన, రక్తదానంపై అవగాహన కల్పిస్తూ పలువురిని స్వచ్ఛంద రక్తదానం వైపు ప్రోత్సహిస్తున్నారు. అక్టోబర్ 1న నిర్వహించే జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. రక్తం అవసరమైన సమయంలో అందుబాటులో ఉండేలా ఆరోగ్యంగా ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు. రక్తదానంపై అపోహలను తొలగించి, మరింత మందిని రక్తదాతలుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. తన రక్తదాన అనుభవం ద్వారా ఇతరుల్లోనూ సేవాభావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

# గుండె వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

## ఏకశిలా హాస్పిటల్ ఎండి డాక్టర్ రమేశ్

**హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ**



గుండె వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. అప్పయ్య సూచించారు. మంగళవారం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా హనుమకొండలోని ఏకశిలా హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో అశోక కాన్ఫరెన్స్ హాల్లో ఉచిత వైద్య శిబిరం, అవగాహన సదస్సు నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు పొరుగు జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్య అతిథిగా డీఎంహెచ్వో డాక్టర్ ఎం. అప్పయ్య పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుండె సంబంధిత నొప్పి వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండడంతో పాటు శారీరక వ్యాయామాన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని తెలిపారు. ఏకశిలా హాస్పిటల్ ఎండీ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు తమ జీవనశైలిలో ఆరోగ్యకరమైన మార్పులు చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ వాకింగ్, వ్యాయామం, యోగా వంటి కార్యకలాపాలను తప్పనిసరిగా అలవాటుగా చేసుకోవాలని తెలిపారు. ఏకశిలా హాస్పిటల్లో నెల రోజులపాటు గుండె సంబంధిత వ్యాధులపై ఉచిత వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అనంతరం ఏకశిలా హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఆసిఫ్ ఇక్బాల్, హాస్పిటల్ కార్డియాలజిస్టులు డాక్టర్ రామకృష్ణ రెడ్డి, డాక్టర్ అనిల్ బన్నా, డాక్టర్ చేతన్ కృష్ణ, క్లినికల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ లావణ్య, సిటీ సర్జన్ డాక్టర్ సబీహానిగార్ లు మాట్లాడుతూ గుండెకు సంబంధించిన నొప్పి వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. కోవిడ్ అనంతరం వయస్సుతో సంబంధం లేకుండా వస్తున్న గుండె సంబంధిత వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వైద్యుల సలహా మేరకు ప్రతి మూడు లేదా ఆరు నెలలకు ఒకసారి గుండెకు సంబంధించిన ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, పరీక్షల ఫలితాల ఆధారంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలనిసూచించారు.

కార్యక్రమం అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 560 మందికి పైగా ప్రజలకు బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఎకో తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహించి, వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ శీదేవి, హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, పేషెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# కలం నుంచి వెండితెరకు.. తనికెళ్ల భరణి ప్రస్థానం

**- రచయితగా తొలి అడుగు.. నటుడిగా చెరగని ముద్ర**

**- సంభాషణల్లో తెలుగు నుడికారం .. నటనలో సహజత్వం.. సాహిత్యంలో ప్రత్యేకత**



**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**

**హైదరాబాద్:**
తెలుగు సినిమా చరిత్రలో రచయితగా, నటుడిగా, దర్శకుడిగా, కవిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి తనికెళ్ల భరణి. 1954 జూలై 14న జన్మించిన ఆయన.. ఏడు దశాబ్దాల జీవిత ప్రయాణంలో తెలుగు సాహిత్యం, రంగస్థలం, వెండితెరతో తన అనుబంధాన్ని కొనసాగిస్తూ ప్రత్యేక ముద్ర వేశారు.

**సాహిత్య నేపథ్యం నుంచి కళారంగం వైపు**

తనికెళ్ల భరణికి సాహిత్యంతో బలమైన అనుబంధం ఉంది. ఆయన కుటుంబ నేపథ్యానికీ తెలుగు సాహిత్య ప్రపంచంతో సంబంధం ఉన్నట్లు జీవిత చరిత్ర వివరాలు పేర్కొంటున్నాయి. కవిత్వం, నాటక రచన, సంభాషణల రచనపై ఆసక్తితో కళారంగంలో తన ప్రయాణాన్ని ప్రారంభించారు.

రంగస్థల అనుభవం ఆయన రచనలకు, నటనకు మరింత బలాన్ని ఇచ్చింది. మనిషి జీవితాన్ని, సమాజంలోని విభిన్న కోణాలను దగ్గరగా పరిశీలించే ఆయన శైలి తర్వాత సినిమాల్లోనూ స్పష్టంగా కనిపించింది.

**సంభాషణల రచయితగా తొలి గుర్తింపు**

1985లో 'కంచు కవచం' చిత్రంతో సంభాషణల రచయితగా సినీ రంగంలోకి అడుగుపెట్టినట్లు సినీ జీవిత చరిత్రలు పేర్కొంటున్నాయి. అదే ఏడాది 'లేడీస్ టైలర్' ద్వారా నటుడిగానూ తెరపై కనిపించారు.

సినిమా సంభాషణల్లో తెలుగు నుడికారం, చమత్కారం, సామాజిక పరిశీలన, సహజమైన మాటతీరు కలపడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. ఆయన రాసిన సంభాషణలు కథలోని పాత్రలను మరింత బలంగా నిలబెట్టాయి.

**నటుడిగా వందలాది పాత్రలు**

రచయితగా వచ్చిన భరణి.. నటుడిగా తనదైన ముద్ర వేసుకున్నారు. హాస్యం నుంచి గంభీరమైన పాత్రల వరకు, విలన్ పాత్రల నుంచి క్యారెక్టర్ పాత్రల వరకు విభిన్నమైన పాత్రలు పోషించారు.

'నువ్వు నేను', 'సముద్రం', 'జల్సా', 'రేసుగుర్రం', 'గబ్బర్‌సింగ్', 'బాహుబలి: ది బిగినింగ్', 'నిన్ను కోరి' తదితర చిత్రాల్లో ఆయన నటన ప్రేక్షకులకు గుర్తుండిపోయింది. తెలుగు సినిమాలతో పాటు తమిళ, కన్నడ, హిందీ చిత్రాల్లోనూ ఆయన పనిచేశారు. అందుబాటులో ఉన్న సినీ రికార్డుల ప్రకారం ఆయన 750కుపైగా చిత్రాల్లో నటించారు.

**'మిథునం'తో దర్శకుడిగా మరో అడుగు**

తనికెళ్ల భరణి దర్శకత్వంలో వచ్చిన 'మిథునం' (2012) ఆయన సినీ ప్రయాణంలో మరో ప్రత్యేక అధ్యాయం. ఎస్.పీ. బాలసుబ్రహ్మణ్యం, లక్ష్మి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ చిత్రం మానవ సంబంధాలు, దాంపత్య అనుబంధం, జీవితంలోని చిన్న చిన్న ఆనందాలను సున్నితంగా ఆవిష్కరించింది.

ఈ చిత్రానికి ఆయనకు దర్శకత్వ విభాగంలో జఅఅవహీూా అవార్డు లభించింది. అలాగే 'మిథునం'కు సంభాషణల రచయితగా నంది అవార్డు కూడా అందుకున్నారు.

**అవార్డులతో ప్రతిభకు గుర్తింపు**

తనికెళ్ల భరణి సినీ ప్రతిభకు పలు అవార్డులు దక్కాయి. 'సముద్రం' చిత్రానికి ఉత్తమ విలన్‌గా, 'నువ్వు నేను' చిత్రానికి ఉత్తమ క్యారెక్టర్ నటుడిగా నంది అవార్డులు అందుకున్నారు. 'మిథునం'కు సంభాషణల రచయితగా మరో నంది పురస్కారం పొందారు.

సాహిత్య రంగంలోనూ ఆయనకు పలు పురస్కారాలు, సత్కారాలు లభించాయి. కవిగా, రచయితగా ఆయన చేసిన కృషికి సాహిత్య సంస్థలు గుర్తింపు ఇచ్చాయి.

**కవిగా.. నాటక రచయితగా..**

సినిమా మాత్రమే తన ప్రపంచం కాదని తనికెళ్ల భరణి తన సాహిత్య రచనల ద్వారా నిరూపించారు. 'పరికిణి', 'నక్షత్ర దర్శనం', 'మాత్రలు', 'ఎందరో మహానుభావులు' వంటి రచనలు ఆయన సాహిత్య ప్రయాణానికి నిదర్శనంగా నిలుస్తాయి. నాటకాలు, నాటికలు కూడా రచించారు.

**కలం, నటన.. రెండూ ఆయుధాలే**

తనికెళ్ల భరణి ప్రయాణాన్ని కేవలం ఒక నటుడి విజయగాథగా చూడలేం. తెలుగు భాషపై మమకారంతో కలం పట్టిన రచయితగా.. రంగస్థలాన్ని అనుభవించిన కళాకారుడిగా.. వందలాది పాత్రలకు జీవం పోసిన నటుడిగా.. దర్శకత్వ బాధ్యతలు చేపట్టిన దర్శకుడిగా.. కవిత్వం రాసిన సాహితీవేత్తగా ఆయన తన బహుముఖ ప్రజ్ఞను చాటుకున్నారు.

ఏడు దశాబ్దాల ప్రస్థానం.. ఎన్నో పాత్రలు.. మరెన్నో జ్ఞాపకాలు

తనికెళ్ల భరణి పేరు వినగానే తెలుగు ప్రేక్షకులకు గుర్తొచ్చేది ఆయన ప్రత్యేకమైన మాటతీరు, సహజమైన నటన, చమత్కారమైన సంభాషణలు. తెరపై పాత్ర చిన్నదైనా.. దానికి తనదైన ముద్రను వేయడం ఆయన ప్రత్యేకత.

ఏడు దశాబ్దాల జీవిత ప్రస్థానంలో కళను తన ఊపిరిగా చేసుకుని.. తెలుగు సినిమా, సాహిత్య రంగాలకు తనదైన సేవ అందించిన తనికెళ్ల భరణి.. బహుముఖ ప్రజ్ఞకు ఒక ప్రత్యేక చిరునామాగా నిలిచారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
01,అక్టోబర్ గురువారము 2026

# పట్టభద్రుల ఓటరు నమోదుపై బీఆర్ఎస్ ఫోకస్

## - అర్హులైన ప్రతి పట్టభద్రుడినీ ఓటరుగా నమోదు చేయించాలి : దాస్యం వినయ్ భాస్కర్

**హనుమకొండ, సెప్టెంబర్ 30, హైదరాబాద్ ఎస్టేట్:**

వరంగల్‌నల్గొండఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై బీఆర్ఎస్ దృష్టి సారించింది. ఇందులో భాగంగా హనుమకొండలోని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ నివాసంలో పార్టీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, డివిజన్ నాయకులు పాల్గొని ఓటరు నమోదు కార్యక్రమంపై కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడినీ ఓటరుగా నమోదు చేయించేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి డివిజన్‌లో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో అర్హులైన పట్టభద్రులను గుర్తించి, ఓటరు నమోదు ప్రక్రియపై వారికి పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ అవసరమైన సమాచారాన్ని అందించాలని, ప్రత్యేక కార్యాచరణతో కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని అన్నారు. పట్టభద్రుల సమస్యలు, వారి హక్కులు, ప్రజాస్వామ్య ప్రక్రియలో వారి భాగస్వామ్యంపై కూడా విస్తృతంగా అవగాహన కల్పించాలని సమావేశంలో నిర్ణయించారు.



కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక

## - 21 గ్రామపంచాయతీల్లో సామాజిక తనిఖీ పూర్తి..

## - తుది నివేదికల సమర్పణ

**గీసుగొండ, సెప్టెంబర్ 30, హైదరాబాద్ ఎస్టేట్:**

మండలంలోని 21 గ్రామపంచాయతీల పరిధిలో 202526 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై 18వ విడత సామాజిక తనిఖీ పూర్తయింది. ఈ తనిఖీల్లో రూపొందించిన తుది నివేదికలను ప్రజల సమక్షంలో ప్రవేశపెట్టేందుకు అక్టోబర్ 1న గీసుగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలోని సమావేశ మందిరంలో ప్రజా వేదిక నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 18 నుంచి 30వ తేదీ వరకు సామాజిక తనిఖీ బృందాలు 21 గ్రామపంచాయతీల్లో పర్యటించి ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాయి. అనంతరం గ్రామసభల్లో తనిఖీ నివేదికలను సమర్పించారు. వాటి ఆధారంగా రూపొందించిన తుది నివేదికలను మండల స్థాయి ప్రజా వేదికలో ప్రవేశపెట్టనున్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, పాత్రికేయులు హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

# రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

## - సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి: నిపుణుల సూచన

**గీసుగొండ, సెప్టెంబర్ 30, హైదరాబాద్ ఎస్టేట్:**

మహిళా సంఘాల ద్వారా పొందుతున్న రుణాలను ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించి ఆర్థికంగా స్వావలంబన సాధించాలని వక్తలు సూచించారు. డిజిటల్ లావాదేవీల్లో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. మచ్చాపురం గ్రామంలో సర్పంచ్ బోడకుంట్ల మానస ప్రకాష్ అధ్యక్షతన ఆర్బీఐ సౌజన్యంతో శ్రీధరణి సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రాజెక్ట్ మేనేజర్ ఈశ్వర్ ముక్కెర మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా రుణాలు సులభంగా అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తే ఆర్థిక సాధికారత సాధించవచ్చన్నారు. పీఎంఎఫ్ఎంఈ వంటి సబ్సిడీ పథకాలను సద్వినియోగం




చేసుకోవాలని, బ్యాంకు లావాదేవీల్లో సిబిల్ స్కోర్‌ను క్రమబద్ధంగా కొనసాగిస్తే రుణ సౌకర్యాలు పొందడం సులభమవుతుందని తెలిపారు. ఎల్‌డీఎం జీవన్ మాట్లాడుతూ ఇతరులు తమ బ్యాంకు ఖాతాలను వినియోగించేందుకు అనుమతించకూడదని సూచించారు. సైబర్ నేరాలు, ఆర్థిక మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, మోసం జరిగిన వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. సబ్సిడీ రుణాల కోసం ఎవరికి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.



భాస్కరాచారి డిజిటల్ లావాదేవీల విధానం, జాగ్రత్తలు, వివిధ బీమా సౌకర్యాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ మానస ప్రకాష్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీధరణి ఫౌండేషన్ అధ్యక్షురాలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ నర్సయ్య, వీవోఏలు నిర్మల, జ్యోతి, సరిత, ధరణి కోఆర్డినేటర్ రమేష్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఓవర్లోడ్‌కు చెక్.. అదనపు డీటీఆర్



**గీసుగొండ, సెప్టెంబర్ 30, హైదరాబాద్ ఎస్టేట్:**

గీసుకొండ మండలం అనంతారం గ్రామంలో విద్యుత్ ఓవర్లోడ్ సమస్యకు చెక్ పడింది. 100 కేవీఏ సామర్థ్యం గల పాత డీటీఆర్‌కు అదనంగా మరో 100 కేవీఏ డీటీఆర్‌ను ఏర్పాటు చేసి బుధవారం ఛార్జింగ్ చేశారు. దీంతో విద్యుత్ భారం తగ్గి సరఫరా సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఏర్పడింది. అదనపు డీటీఆర్ ఏర్పాటు, ఛార్జింగ్ ప్రక్రియను డీఈ బి. దానయ్య, ఏడీఈ బానోత్ రవి నాయక్, ఏఈ ఆర్. సందీప్ పర్యవేక్షించారు. ఎల్ఎం మల్లికార్జున్, ప్రశాంత్, కాంట్రాక్టర్ వీరన్న, గ్రామ సర్పంచ్ తాటికాయల సతీష్‌తో పాటు గ్రామ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈ బి. దానయ్య మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తిన వెంటనే విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్థులకు వివరించారు.

# అడ్డా కార్మికులకు బీజేపీ కార్మిక విభాగం అండ

## రాపాక రాంబాబు

**ఎల్బీనగర్, సెప్టెంబర్ 30:**

అల్కాపురి కాలనీలో మున్సిపల్ కార్మికులు, అడ్డా కార్మికులను బీజేపీ కార్మిక విభాగం రంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ రాపాక రాంబాబు కలుసుకుని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి బీజేపీ కార్మిక విభాగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాంబాబు భరోసా ఇచ్చారు.



# పాము కాటుకు గురైన సర్పంచ్‌కు పరామర్శ

## - వ్యవసాయ క్షేత్రంలో ఘటన..

## - ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న టిడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షుడు యాకుబ్ నాయక్

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 30, హైదరాబాద్ ఎస్టేట్:**

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ధర్మతండ గ్రామపంచాయతీ సర్పంచ్ బోడ రవి నాయక్‌ను ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) వరంగల్ జిల్లా అధ్యక్షుడు జాటోతు యాకుబ్ నాయక్ బుధవారం పరామర్శించారు. పాము కాటుకు గురై ప్రభుత్వ వైద్య కళాశాలలో చికిత్స పొందుతున్న రవి నాయక్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. రవి నాయక్ మంగళవారం తన వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించేందుకు వెళ్లిన సమయంలో గడ్డిలోని చిత్తడి ప్రదేశం నుంచి వెళ్తుండగా పాము కాటు వేసింది. వెంటనే చికిత్స నిమిత్తం ఏరియా సివిల్ ఆస్పత్రికి వెళ్లగా, అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిత్తరంజన్, కరోబార్



శ్రీనివాస్, డాక్టర్ మోర్రీ రాజు, జాటోతు సునీత, బోడ సునీత తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ కుంట దళితుల సమాధుల స్థలం ఆక్రమణకు యత్నం

## - 150 ఏళ్ల చరిత్ర ఉన్న శ్మశాన వాటిక భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారని లస్కర్ సింగారం దళితుల ఆందోళన



**హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ**

హనుమకొండలోని పోచమ్మకుంట శివారు 71వ సర్వే నంబర్ పరిధిలోని దళితుల స్మశాన వాటిక భూమిని ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని ఆరోపిస్తూ లష్కర్ సింగారం గ్రామానికి చెందిన దళితులు స్మశాన వాటిక ఎదుట తీవ్ర ఆందోళన చేపట్టారు. 69వ సర్వే నంబర్‌ను అడ్డుపెట్టుకుని బీజేపీ నాయకుడు తీగల సతీష్ గౌడ్, గుజ్జుల మధుకర్, జనగాం శ్రీకాంత్ అనే ముగ్గురు వ్యక్తులు దౌర్జన్యంగా తమ సమాధుల స్థలాన్ని ఆక్రమించాలని చూస్తున్నారని వారు మండిపడ్డారు. ఈ సందర్భంగా లష్కర్ సింగారం దళిత నాయకులు హనంకొండ సోమయ్య, కాలేబు, పుల్ల చిన్న, మట్టెడ అనిల్, మాట్లాడుతూ... 71వ సర్వే నంబర్‌లో మొత్తం 12 ఎకరాల 25 గుంటల భూమి ఉంటే, అందులో దాదాపు 10 ఎకరాల స్థలాన్ని గత 150 ఏళ్లుగా తమ దళిత వర్గం వారు స్మశాన వాటికగా ఉపయోగిస్తున్నారని వివరించారు. తరతరాలుగా ఉన్న పూర్వీకుల సమాధులతో పాటు సంబంధిత డెత్ సర్టిఫికెట్లే ఇందుకు పక్కా ఆధారాలని స్పష్టం చేశారు. అక్రమ ఆక్రమణలను ప్రశ్నిస్తే తమను భయభ్రాంతులకు గురిచేస్తూ, ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మరియు అధికారులు తక్షణమే స్పందించి సర్వే ద్వారా హద్దులు నిశ్చయించి, స్మశాన వాటిక భూమిని పరిరక్షించాలని, భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఊరంతా రాజకీయాలకు అతీతంగా ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు..

# ఇది పేదలకు జరుగుతున్న పట్టాభిషేకం: సీఎం చంద్రబాబు

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతోందని, డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రంలో అభివృద్ధి జెట్ స్పీడ్‌తో పరుగులు పెడుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ, విజయవాడలో 26,401 పేద కుటుంబాలకు ఆయన ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. సోమవారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో 'పేదలకు పట్టాభిషేకం' పేరిట నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "విశాఖపట్నంలో 28 వేల మందికి, మంగళగిరిలో 5,800 కుటుంబాలకు ఇప్పటికే పట్టాలు అందజేశాం. ఇప్పుడు విజయవాడలో 26,401 కుటుంబాలకు రూ.28,112 కోట్ల విలువైన 707 ఎకరాల భూములపై పూర్తి హక్కులు కల్పిస్తున్నాం. ఇది పేదల ఆత్మగౌరవానికి మా ప్రభుత్వం చేస్తున్న పట్టాభిషేకం" అని పేర్కొన్నారు. ఇప్పటివరకు మొత్తం 60 వేల కుటుంబాలకు రూ.52 వేల కోట్ల విలువైన భూములను అందించడాన్ని తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

గొడ్డలి పార్టీ అంటూ తీవ్ర విమర్శలు

గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "2019-24 మధ్య పాలకులు ప్రతి ఇంట్లో ఆస్తుల వివాదాలు సృష్టించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో ప్రజలను భయాందోళనకు గురిచేశారు. సర్వే రాళ్లపై తమ బొమ్మలు ముద్రించుకోవడం కోసం రూ.800 కోట్ల ప్రజా ధనాన్ని వృథా చేశారు. ఇప్పుడు మేము రాజముద్రతో కూడిన వివాదరహిత పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నాం" అని వెల్లడించారు. పురాణాల్లో యజ్ఞాలకు రాక్షసులు అడ్డుపడినట్లు, తాము చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనికి గొడ్డలి పార్టీ అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపించారు. అమరావతి నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాయడం, చెరకు తోటలను తగలబెట్టడం వంటి చర్యలకు పాల్పడ్డారని మండిపడ్డారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టి తమ ప్రభుత్వానికి రెండు కళ్లని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "పట్టిసీమను అడ్డుకోవాలని చూసినా, పట్టుదలతో పూర్తి చేసి కృష్ణా డెల్టాకు నీరందించాం. వచ్చే ఏడాది నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి గ్రావిటీ



ద్వారా నీటిని సరఫరా చేస్తాం. అలాగే రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులను మూడేళ్ల కాలంలో పూర్తి చేస్తాం" అని హామీ ఇచ్చారు. మహిళా సాధికారతలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని, కేంద్ర గణాంకాల ప్రకారం విమెన్ వర్క్ ఫోర్సులో విశాఖపట్నం, విజయవాడ నగరాలు దేశంలోనే అగ్రస్థానంలో నిలిచాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

పేదలందరికీ సొంత ఇల్లు, ఇంటి స్థలం, కుళాయి కనెక్షన్ అందించడమే కూటమి ప్రభుత్వ అంతిమ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికగా సాగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



## యాదగిరిగుట్ట ఆర్టీసీ కార్మికుల కూటమికి గౌరవ అధ్యక్షుడిగా బీర్ల ఐలయ్య



**ఎల్బీనగర్ సెప్టెంబర్ 30**

యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో కార్మికుల కోరిక మేరకు ఐఎన్‌టీయూసీ, టీయూడబ్ల్యూయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్ ఐక్య కూటమికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గౌరవ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించేందుకు అంగీకరించారు. డిపో అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. గతంలోనూ కార్మికుల సమస్యలు, సమ్మె సమయంలో వారికి అండగా నిలిచినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి గున్న ప్రభాకర్, గ్యారేజ్ కార్యదర్శి నర్సింగ్‌రావు, డిపో అధ్యక్షుడు ప్రవీణ్, ముఖ్య సలహాదారు ఏ.ఆర్.రెడ్డి, రీజినల్ సహాయ కార్యదర్శి అనంతుల శ్రీనివాస్ గౌడ్ జంగయ్య రాము సత్తయ్య లక్ష్మణ్ కేకే రెడ్డి శంకర్ మల్లేష్ మహిళా కార్యదర్శి లక్ష్మీబాయి సిహెచ్ రమణ పారిజాత పుష్పలత సుజాత తదితరులు పాల్గొన్నారు

## దాసర్లపల్లి పంచముఖ హనుమాన్ రామలింగేశ్వర దేవాలయం ఆవరణంలో రెండు లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం




**హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 30**

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామంలో ,శ్రీ పంచముఖ హనుమాన్ రామలింగేశ్వర దేవాలయం ఆవరణలో, దాదాపు రెండు లక్షల రూపాయలతో సిసి రోడ్డు వేసిన గ్రామ పెద్దలు జంబుల అంజన్ రెడ్డి గారి కుమారుడు జంబుల శివరాం రెడ్డి . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టేకుమట్ల బాల్ రాజ్, దేవాలయ చైర్మన్ జంబుల దయాకర్, గ్రామ పెద్దలు కొండం శివశంకర్ గౌడ్, తాండ్ర పెద్ద సాయిలు, దాసరాజు, పోలేమోని రాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ చిగిరింత పారిజాత నరసింహ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

**హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 30**




రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిగళ్ల అజయ్,ఉపాధ్యక్షులు చింతకింది నవీన్ గౌడ్, మహేశ్వరం మండలం క్రిస్టియన్ మైనారటి అధ్యక్షులు శ్రీ బుసనగారి స్వామి,మహేశ్వరం మండలం రాజ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు శ్రీ బాట రాజు,తుక్కుగూడ డివిజన్ ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రటరీ కోదాసు అభిషేక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన ఎంపీడీవో శారదమ్మ, సర్పంచ్ వినోద్ రాథోడ్

**హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 30:)**



రంగారెడ్డిజిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలంలోని పడమటి తండా గ్రామంలో... మహేశ్వరం ఎంపీడీవో శారదమ్మ, మరియు గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్, పింఛన్ లబ్ధిదారులకు 11 మందికి అందజేయడం జరిగింది.. శారదమ్మ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేస్తామని అన్నారు అంతేకాకుండా రెండో విడతగా.. వచ్చే దానిలో లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి పింఛన్లు వచ్చేటట్లు చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.. అనంతరం గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న ప్రతి లబ్ధిదారులకి పింఛన్లు అందజేయవలసిందిగా ఎంపీడీవో శారదమ్మకి విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో.మహేశ్వరం మండల ఎంపీడీవో , పడమటి తండా సర్పంచ్ వినోద్ రాథోడ్ , డిప్యూటీ సర్పంచ్ రాజు, గ్రామ వార్డు సభ్యులు, సెక్రటరీ సుభద్ర దేవి, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## మహేశ్వరం పట్టణంలో ఉర్స్ ఇ షరీఫ్ దర్గా గ్రంధోత్సవం

**( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి సెప్టెంబర్ 30:)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో హజరత్ సయ్యదినా యతిమ్ షావలి రహమతుల్లా అలై మరియు హజరత్ సయ్యదినా గుమాన్ షా వలి రాహమతుల్లా అలై దర్గా ఉర్సు ఇ షరీఫ్ గ్రంథోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం జామా మజీద్ ఇమామ్ సాబ్ సయ్యద్ అహ్మద్ అలీ దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు దర్గాకు గ్రంథము గిలాఫ్ చద్దర్ పువ్వులు సమర్పించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేకంగా దువా చేశారు ఈ కార్యక్రమంలో దర్గా సేవకుడు మొహమ్మద్ షఫీ ఉద్దీన్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, గ్రామపంచాయతీ 5వ వార్డ్ నెంబర్ షేక్ ఆజామ్, మాజి కో ఆప్షన్ నెంబర్. షేక్ అబుబకర్ బావజీర్. సయ్యద్ ఆదిల్ అలీ,గ్రామ పెద్దలు మహమ్మద్ సమియోద్దీన్ , మహమ్మద్ జైనులుద్దీన్, షేక్ అహ్మద్, మహమ్మద్ అబ్బాస్, మొహమ్మద్ ముస్తాక్ ఖాద్రి, మొహమ్మద్ అష్ఫాక్ ఖాదరి, సయ్యద్ ఫరీద్ ఖాద్రి, మహమ్మద్ అబ్దుల్లా, మహమ్మద్ ఖాజా మైనుద్దీన్. మొహమ్మద్ అసదుద్దీన్ ఫైజాన్, మొహమ్మద్ ఉమానుద్దీన్. మొహమ్మద్ రాహిల్ ఉద్దీన్, మహమ్మద్ ఐఫోన్ ఉద్దీన్, మహమ్మద్ అనాజ్, మమ్మద్ సాద్, మహమ్మద్ యాసిన్, మహమ్మద్ అమీర్, మహమ్మద్ కరీం, తదితరులు పాల్గొన్నారు.



## యాచారం పీఏసీఎస్‌కు రైతులే ప్రాధాన్యం

### రైతు సేవల్లో యాచారం పీఏసీఎస్ ముందడుగు

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి సెప్టెంబర్ 30:-**



యాచారం, రైతుల అవసరాలకు అనుగుణంగా సేవలను విస్తరిస్తూ యాచారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందుకు సాగుతోందని చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం యాచారం పీఏసీఎస్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

సంఘం పరిధిలోని రైతులకు వ్యవసాయ రుణాలతో పాటు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందిస్తున్నట్లు చైర్మన్ వివరించారు. 20 రెవెన్యూ గ్రామాలు, 24 అనుబంధ గ్రామాలు, 24 గ్రామ పంచాయతీల పరిధిలో 8,221 మంది సభ్యులు, 19,913 రైతు కుటుంబాలకు సంఘం సేవలు అందిస్తోందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సంఘం రూ.28,32,061.18 నికర లాభాన్ని ఆర్జించిందని తెలిపారు. సంఘానికి ++1 సొంత భవనం, 100 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాము ఉన్నాయని చెప్పారు. రైతులకు మొత్తం రూ.26.88 కోట్ల స్వల్పకాలిక రుణాలు మంజూరు చేయగా, రూ.12.56 కోట్ల మేర రుణాలు రెన్యువల్ అయినట్లు వెల్లడించారు. రైతులు పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని, బకాయిలను నిర్ణీత గడువులోగా చెల్లించాలని సూచించారు. సమావేశంలో రుణాలు, లీగల్ కవరేజ్, హెచ్‌డీసీసీబీ రుణ విధానాలు, నూతన బడ్జెట్ తదితర అంశాలపై చర్చించి తీర్మానాలను ఆమోదించారు. మేనేజర్ నాగలక్ష్మి, సీఈఓ నాగరాజు, ఉపాధ్యక్షుడు కారింగు యాదయ్యతో డైరెక్టర్లు పాల్గొన్నారు.

## శిక్షణలో సత్తా చాటిన ఎఫ్‌బీవో కొట్టే నరేశ్

### - దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో ఆరు నెలల శిక్షణ.. పీసీసీఎఫ్ చేతుల మీదుగా బంగారు పతకం

### - 39వ బ్యాచ్‌లో ఉత్తమ ప్రతిభ.. మాకిడి సెక్షన్‌కు ప్రత్యేక గుర్తింపు






**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 30**

అటవీశాఖలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న సిర్పూర్(టి) మండలం మాకిడి సెక్షన్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్‌బీవో) కొట్టే నరేశ్ శిక్షణలో సత్తా చాటారు. హైదరాబాద్‌లోని దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో నిర్వహించిన 39వ బ్యాచ్ ఆరు నెలల శిక్షణను విజయవంతంగా పూర్తిచేశారు. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నరేశ్‌కు పీసీసీఎఫ్ చేతుల మీదుగా బంగారు పతకం అందించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిలో ప్రతిభకు లభించిన ఈ గుర్తింపు మాకిడి సెక్షన్‌కు ప్రత్యేకంగా నిలిచింది.

**ఆరు నెలలపాటు శిక్షణ**

ఎఫ్‌బీవోలుగా బాధ్యతలు నిర్వహించే సిబ్బందికి విధుల్లో అవసరమైన పరిజ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించేందుకు దూలపల్లి ఫారెస్ట్ అకాడమీలో ఆరు నెలలపాటు శిక్షణ నిర్వహించారు. 39వ బ్యాచ్‌లో భాగంగా కొనసాగిన ఈ శిక్షణలో అటవీశాఖకు సంబంధించిన పలు అంశాలను బోధించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనే విధానాలు, విధుల నిర్వహణలో పాటించాల్సిన పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. అటవీ సంరక్షణ, వన్యప్రాణుల పరిరక్షణ, అటవీ చట్టాలు, అటవీ సంపద రక్షణ, క్షేత్రస్థాయి పర్యవేక్షణ, శాఖాపరమైన విధుల నిర్వహణ తదితర అంశాలు శిక్షణలో భాగంగా ఉన్నాయి. ఆయా అంశాలపై శిక్షణార్థులకు అవగాహన కల్పించడంతోపాటు వివిధ కార్యక్రమాలు, పరీక్షలు నిర్వహించి వారి ప్రతిభను అంచనా వేశారు.

**శిక్షణలో ప్రతిభ**

కొట్టే నరేశ్ శిక్షణ కాలంలో క్రమశిక్షణతో వ్యవహరిస్తూ వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచారు. శిక్షణలో నిర్వహించిన పరీక్షలు, కార్యక్రమాల్లో మెరుగైన ప్రతిభ చూపారు. క్షేత్రస్థాయికి సంబంధించిన అంశాల్లోనూ చురుగ్గా పాల్గొన్నారు. దీంతో ఆరు నెలల శిక్షణను విజయవంతంగా పూర్తిచేయడంతోపాటు ఉత్తమ ప్రతిభ కనబరిచిన శిక్షణార్థిగా గుర్తింపు పొందారు.

**పీసీసీఎఫ్ చేతుల మీదుగా బంగారు పతకం**

శిక్షణ పూర్తయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన శిక్షణార్థులకు పురస్కారాలు అందించారు. ఇందులో కొట్టే నరేశ్‌కు బంగారు పతకం దక్కింది. పీసీసీఎఫ్ చేతుల మీదుగా ఈ పతకాన్ని అందుకున్నారు. ఆరు నెలల శిక్షణలో కనబరిచిన ప్రతిభకు ఈ పురస్కారం గుర్తింపుగా నిలిచింది. పతకం అందుకోవడం పట్ల నరేశ్ సంతోషం వ్యక్తం చేశారు.

**విధుల్లో ఉపయోగపడనున్న శిక్షణ**

ఎఫ్‌బీవోలు అటవీ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తారు. అటవీ సంపదను కాపాడటం, అటవీ ప్రాంతాలను పర్యవేక్షించడం, వన్యప్రాణుల సంరక్షణకు చర్యలు తీసుకోవడం, అటవీ చట్టాల అమలుకు సహకరించడం వంటి బాధ్యతలను నిర్వహిస్తారు. ఈ క్రమంలో శిక్షణలో పొందిన పరిజ్ఞానం, నైపుణ్యాలు విధుల్లో మరింత సమర్థంగా పనిచేసేందుకు దోహదపడనున్నాయి. అటవీ ప్రాంతాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించడం, అటవీ సంపదకు నష్టం కలిగించే చర్యలను గుర్తించడం, శాఖాపరమైన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడం వంటి అంశాల్లో శిక్షణ ఉపయోగపడుతుందని సిబ్బంది తెలిపారు. వన్యప్రాణుల సంరక్షణలోనూ క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

**మాకిడి సెక్షన్‌కు గుర్తింపు**

మాకిడి సెక్షన్‌లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న కొట్టే నరేశ్ శిక్షణలో బంగారు పతకం సాధించడం ఆ సెక్షన్‌కు గుర్తింపుగా నిలిచింది. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బంది శిక్షణలోనూ తమ ప్రతిభను చాటడం పట్ల అటవీశాఖ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. నరేశ్ సాధించిన ఈ గుర్తింపు ఇతర సిబ్బందికి కూడా ప్రోత్సాహాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.

**సిబ్బంది అభినందనలు**

బంగారు పతకం సాధించిన కొట్టే నరేశ్‌ను అటవీశాఖ సిబ్బంది అభినందించారు. విధుల్లో భాగంగా బాధ్యతలు నిర్వహిస్తూనే శిక్షణకు హాజరై ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. శిక్షణలో సాధించిన పరిజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో ఉపయోగిస్తూ అటవీ సంరక్షణకు మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ విధుల్లో ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ అటవీ సంపద, వన్యప్రాణుల పరిరక్షణలో మరింతగా రాణించాలని సహచర సిబ్బంది కోరారు. నరేశ్ సాధించిన బంగారు పతకం మాకిడి సెక్షన్ సిబ్బందికి సంతోషాన్ని కలిగించిందని తెలిపారు.

# క్వాంటమ్ నుంచి ఉద్యోగాల వరకు..

## ఏపీ భవిష్యత్‌పై లోకేశ్ కీలక వ్యాఖ్యలు



యువతకు ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్2026లో సీనియర్ జర్నలిస్టు, ఇండియా టుడే కన్సల్టింగ్ ఎడిటర్ రాజ్‌దీప్ సర్దేశాయ్‌తో జరిగిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు.

**యువతకు ఉద్యోగాలే తొలి లక్ష్యం**

యువత తమను అడుగుతున్నది ఒక్కటేనని.. మరిన్ని ఉద్యోగాలు కల్పించాలని కోరుకుంటున్నారని లోకేశ్ చెప్పారు. అందుకే ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. విద్యా పాఠ్యాంశాలను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మారుస్తున్నామని, వివిధ రంగాల్లో పెట్టుబడులు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు పెంచుతున్నామని చెప్పారు.

**జెన్-జీ మార్పు కోరుకుంటోంది**

కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా యువతలో కొత్త మార్పు కనిపిస్తోందని లోకేశ్ అన్నారు. వ్యవస్థలో మార్పులు రావాలని కోరుకుంటున్న యువత ఒక వర్గంగా ముందుకు వస్తోందని చెప్పారు. యువతతో కలిసి సమస్యలకు పరిష్కారాలు వెతకడం తనకు ఉత్సాహాన్నిస్తోందన్నారు.

**డీఎస్సీపై ఆరోపణలు.. సర్టిఫికెట్లపై క్లారిటీ**

ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ పరీక్షను పారదర్శకంగా నిర్వహించామని లోకేశ్ తెలిపారు. క్రీడా కోటాలో ఎంపికైన విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలే జారీ చేశారని చెప్పారు. ఈ అంశంపై కోర్టు, సీబీఐ దర్యాప్తు కోరినా.. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

**అమరావతిలో 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ం**

క్వాంటమ్ టెక్నాలజీ ఊహ కాదని.. ఇది నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీ అని లోకేశ్ అన్నారు. తొలి 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతిలో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. పరిశోధనలు, మెటీరియల్ సైన్స్, క్రయోజెనిక్ టెక్నాలజీ వంటి రంగాల్లో పని చేస్తూ క్వాంటమ్ ఎకోసిస్టమ్‌ను నిర్మించాలనుకుంటున్నామని చెప్పారు.

**విద్యా వ్యవస్థలో సమూల మార్పులు**

విద్యా వ్యవస్థ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మారాలని లోకేశ్ అన్నారు. గత రెండేళ్లలో 16 వేల మంది ఉపాధ్యాయులను నియమించామని తెలిపారు. ఏఐ నుంచి క్వాంటమ్ వరకు భవిష్యత్ టెక్నాలజీలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యా వ్యవస్థలో సంస్కరణలకు కనీసం దశాబ్ద కాలం పడుతుందని పేర్కొన్నారు.

**పెట్టుబడులకు '3ఎస్' మంత్రం**

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు తీసుకొచ్చేందుకు స్పీడ్, సర్వీస్, స్టెబిలిటీ అనే 3ఎస్ విధానాన్ని అనుసరిస్తున్నామని లోకేశ్ చెప్పారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వడం, వాటి పురోగతిని ఎప్పటికప్పుడు పెట్టుబడిదారులకు తెలియజేయడం, ప్రభుత్వాలు మారినా విధానాల్లో స్థిరత్వం ఉండేలా చూడటం తమ విధానమన్నారు. వ్యవసాయం నుంచి క్వాంటమ్ వరకు 23 క్లస్టర్లలో పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలకు ఘన సన్మానం



హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి)

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు బోధిస్తున్న ఇందిరామేడం కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడంతో విద్యార్థులు ఎంతో సంతోషంతో ఆనందంతో ఉప్పొంగి పోయారు. అనంతరం ఉత్తమ అవార్డు గ్రహీత మాట్లాడుతూ తనకి ఈ ఉత్తమ అవార్డు రావడం నేను చేసిన కృషి వల్లే ఈ అవార్డు అవార్డు నాకు రావడం జరిగినదని నా వంతు నా పిల్లలకు సాయశక్తిలా కృషి చేస్తానని వారు కొనియాడారు నాకు ఇంతటి అవకాశం ఇచ్చిన నాతోటి ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీజీ సేఫ్ డ్రగ్స్ వింగ్ తొలి డైరెక్టర్ రామ్‌ధన్‌కు ఫార్మసీ రిటైలర్ల సన్మానం



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** తెలంగాణ ఆహార మరియు నిత్యావసర ఔషధాల ప్రమాణాల ప్రాధికార సంస్థ (టీజీ సేఫ్ - ఔషధ భద్రతా విభాగం) తొలి డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ జి. రామ్‌ధన్‌ను కెమిస్టులు, ఫార్మసీ రిటైలర్ల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ రిటైలర్ల ప్రతినిధులు బోగ శివ కుమార్, విశ్వనాథం, పూర్ణ చందర్, శ్యామ్‌లు పాల్గొని రామ్‌ధన్‌ను దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ... టీజీ సేఫ్ కమిషనర్, పోలీసు అధికారి శ్రీ అవినాష్ మొహంతి పర్యవేక్షణలో, నూతన డైరెక్టర్ రామ్‌ధన్ నాయకత్వంలో రాష్ట్రంలో ఔషధ భద్రత, నియంత్రణ వ్యవస్థ మరియు ప్రజారోగ్య పరిరక్షణ మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన బాధ్యతల్లో ఆయన ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

# ఇక్కడున్నది మోదీ-చంద్రబాబు-పవన్ అని గుర్తుంచుకోవాలి : సీఎం చంద్రబాబు మాస్ వార్నింగ్

- మోదీ సహకారం, పవన్ హుషారుతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామన్న చంద్రబాబు
- గత ప్రభుత్వ హయాంలో 880 కి.మీ. సీసీ రోడ్లు వేశారన్న చంద్రబాబు
- మేం రెండేళ్లలో 6,500 కి.మీ. వేశామని వెల్లడి
- అభివృద్ధికి అడ్డుపడితే ఎంతమాత్రం సహించబోమని హెచ్చరిక
- స్థానిక ఎన్నికల్లోనూ కూటమిదే విజయం ఖాయమన్న చంద్రబాబు

కూటమి ప్రభుత్వం పేదలకు పట్టాభిషేకం చేస్తుంటే, మరికొందరు విధ్వంసంతో రక్తాభిషేకం చేస్తామంటున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే సహించే ప్రసక్తి లేదని, ఇక్కడ ఉన్నది మోదీ, చంద్రబాబు, పవన్ అని గుర్తుంచుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రత్యర్థులను హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలోని విధ్వంసానికి, నేటి కూటమి ప్రభుత్వ వికాసానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ఉదయగిరి నియోజకవర్గంలో నిర్వహించిన 'పల్లె పండుగ-3.0' బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు.

ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, తన అనుభవం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ హుషారుతో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమికి చారిత్రక విజయాన్ని అందించారని, ప్రస్తుతం ఆ ప్రజాదరణ మరింత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమిదే ఘనవిజయమని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పల్లెలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, కనీస సౌకర్యాల కల్పనకు కూడా నిధులు లేని దుస్థితి నెలకొందని విమర్శించారు.

గత ఐదేళ్లలో కేవలం 880 కిలోమీటర్ల సీసీ రోడ్లు మాత్రమే నిర్మిస్తే, తమ ప్రభుత్వం కేవలం రెండేళ్ల వ్యవధిలోనే 6,500 కిలోమీటర్ల రోడ్లను నిర్మించిందని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం, ఖాళీ ఖజానా ఉన్నప్పటికీ, 'సూపర్ సిక్స్' వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు రెండో దశను పూర్తి చేసి



ఉదయగిరి నియోజకవర్గానికి సాగు, తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.

# పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం



హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి)

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మద్దిరాల పోలీసులు పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సీఐ ఉపేందర్‌రావు పాల్గొని విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, మహిళలు మరియు బాలికలపై జరిగే నేరాలు, రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు తదితర అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని సూచించారు. మహిళలు, బాలికల భద్రత కోసం పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మీరా, కానిస్టేబుల్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.







